
# గొప్ప పిరమిడ్
## మరియు బైబిలు

పాఠము-20



బైబిలులోని
అత్యున్నతమైన సత్యములు

*నీ వాక్యమే సత్యము. యోహాను 17:17*

# బైబిలులోని అత్యున్నతమైన సత్యములు

## పాఠము - 20

# గొప్ప పిరమిడ్ మరియు బైబిలు

**ముఖ్య గమనిక: ప్రతి వేద వాక్య సూచనల కొరకు, దయతో మీ బైబిలు గ్రంథమును పరిశీలన చేసి సమగ్రముగా చదవండి.**

ఈ రోజు మనం ప్రపంచంలోని “7 వింతలలో”– ఒకటైన ఐగుప్త నందుగల గొప్ప గీజా –పిరమిడ్ గురించి ధ్యానించబోతున్నాం. ఇదిగో ఈ వింతలకు బైబిల్లో గల వింతకు ఆశ్చర్యమైన సంబంధమును కలిగియున్నది !!

ఈరోజు మనం ప్రపంచంలోని “7 వింతలలో”– ఒకటైన ఐగుప్త నందుగల గొప్ప గీజా –పిరమిడ్ గురించి ధ్యానించబోతున్నాం. ఇదిగో ఈ వింతలకు బైబిల్లో గల వింతకు ఆశ్చర్యమైన సంబంధమును కలిగియున్నది !!



ఈ గొప్ప పిరమిడ్ మాత్రమే పురాతన వింతలలో నుంచి ఇప్పటివరకు నిలిచియున్నటువంటిదిగా నేటి కాలంలో "వున్న ప్రపంచ ఏడు వింతలలో" కూడా ఒకటిగా లెక్కింపబడుచున్నది. కానీ ప్రస్తుతం మన యొక్క ధ్యానం పిరమిడ్ చరిత్రను బట్టి మాత్రమే కాకుండా మరింత అధికంగా ఉన్నటువంటి గొప్ప ఆశ్చర్యకరమైన వాటిని ధ్యానించనున్నాం.

## అవును! పిరమిడ్ అనునది బైబిలులో సంబంధం కలిగియున్నది!

### ఇది ఎలా? మరియు ఏ విధంగా ఇది సాధ్యపడుతుందని మీరు ఆశ్చర్యపడుతున్నారా?

ఈ వాక్యంతో ప్రారంభించుకొని చూద్దాం-

**యెషయా 19:19,20**

**"ఆ దినమున ఐగుప్తుదేశము మధ్యను యెహోవాకు ఒక బలిపీఠమును దాని సరిహద్దునొద్ద యెహోవాకు ప్రతిష్ఠితమైన యొక స్తంభమును ఉండును. అది ఐగుప్తుదేశములో సైన్యములకధిపతియగు యెహోవాకు సూచనగాను సాక్ష్యార్థముగాను ఉండును. బాధకులనుగూర్చి వారు యెహోవాకు మొఱ్ఱపెట్టగా ఆయన వారి నిమిత్తము శూరుడైన యొక రక్షకుని పంపును అతడు వారిని విమోచించును."**

అవును! ఈ ఆసక్తికరమైన ప్రవచనంలో యెషయా ప్రవక్త ద్వారా పంపబడింది, గత 150 సంవత్సరముల వరకు కొంతమట్టుకు మాత్రమే గ్రహించబడింది.

ఇది దేవుడును, సైన్యములకు అధిపతియగు ప్రభువైన దేవుడిని ఐగుప్తులోని బలిపీఠమును గురించి పలుకుతున్నది!!!

### "ఐగుప్తు దేశము మధ్యలో" పేర్కొనబడిన ఈ "బలిపీఠమును" మరియు "స్తంభము" ఏమిటి?

యెషయా పలికినా "బలిపీఠము" ఐగుప్తు దేశములో ఈ గొప్ప గీజా పిరమిడ్ తప్ప మరియొకటి లేదు గానీ...

**మీరు ఆశ్చర్యపోయరూరా!! అది ఎలాగో చూద్దాం!!**

కానీ దానికన్నా ముందు ఈ గొప్ప పిరమిడును గురించి పరిచయమును, ఇది కలిగి ఉన్న ఆ గొప్ప రూపలావణ్యమును మరియు మహాత్యమును పూర్తి వివరమును తెలుసుకుందాం.




మొదటగా ఈ గొప్ప పిరమిడ్ 486 అడుగుల ఎత్తును అనగా ఈ రోజుల్లో 40 నుండి 45 అంతస్తుల భవనపు ఎత్తును కలిగియున్నది.

ఇది నాలుగు మూలాధారాలతో ప్రతి ఒక్కటి 764 అడుగుల పొడవు అనగా 764 చదరపు అడుగుల పొడవు కలిగి ఉన్నది !

ఇది 13 ఎకరాల భూభాగం కన్నా ఎక్కువ ప్రదేశాన్ని ఆక్రమించి ఉన్నది.

ఇది “గొప్ప” పిరమిడ్ గా పిలువబడుచున్నది ఎందుకనగా ఇది ఐగుప్తులోని ఇతర పిరమిడ్ల కంటెను ఎక్కువగా మించినదై ఉన్నతమైన పనితనమును కలిగియున్నది.

ఇది అన్ని ఆలయాల కన్నా, మందిరాల కన్నా ఎప్పటినుండో క్రైస్తవులు జన్మిస్తున్నటువంటి ఇంగ్లాండులో కట్టబడిన దానికన్నా గొప్పది, రాతి పరికరము కలిగియున్నది.

దీనితో పాటు ఐగుప్తులోని అనేక పిరమిడ్లయందు, ఇది అపూర్వమైన ఏకైక పిరమిడ్ గా ఉన్నది, ఎందుకనగా ఇది మిగిలిన వాటి వలె **ఫరో కొరకైన సమాధి కాదు** మరియు ఇది వరుసగా వచ్చు మార్గములను మరియు గదులను కలిగియున్నది.

ప్రతి ఒక ఘణాకారపు పెద్ద రాయి **బరువు సరాసరి 16 టన్నులు** మరియు రాతికి రాతికి మధ్య నడుమ గల ఖాళీ ప్రదేశం **"ఒక కాగిత మందమంతటి"** కంటే ఎక్కువ లేదు మరియు సిమెంట్ ద్వారా మేలిమి పొరను కలిగియున్నది.

**ఈ రాతి బండలను ఎలా మోసి ఉంటారు?**

**మరియు దాని స్థానాలలో వాటిని ఎలా అమర్చి ఉంటారు?**

**ఇది ఒక గొప్ప ఆశ్చర్యం!**

ఒకే ఒక రాయి అంచనా వేయబడిన బరువు **880 టన్నులు లేక 8 లక్షల 80 వేల కేజీలు** అని కనుగొనబడినది !!

**ఊహించండి...!**



ఈ రాళ్లు **30 అడుగుల పొడవు !!** నేడు మనకున్న విధంగా ఆనాడు యంత్రములు లేవు ఈరోజుల్లో ప్రపంచంలోనే మనకున్న విలువైన యంత్రం ద్వారా రెండు ఉపరితలాల్లో 30 అడుగుల పొడవు గల రాళ్లను చేయగలం.

ఇది నాలుగు వేల సంవత్సరాల వయస్సును కలిగియున్నదని చెప్పబడింది. ఇది క్రీ.పూ. **2170** వ సంవత్సరము నందు నిర్మించబడి ఉండవచ్చునని అంచనా వేయబడినది.

**ఈ పిరమిడ్ మొత్తం బరువు 6 మిలియన్ల లేదా 60 లక్షల టన్నులు** ఉండవచ్చునని అంచనా వేయబడింది మరియు దీన్ని తొలగించాలన్నా లేక కూల్చివేయాలన్నా వెయ్యి టన్నులు మోయగల 6 వేల రైళ్లు అవసరమైయున్నది.

**ఈ సంగతిని ఒక్కసారి ఊహించండి!!**

వాస్తవంగా ఆ నిర్మాణాన్ని తొలగించాలని అనుకుంటే ఐగుప్తు యొక్క ఆస్తి అంతయు ఆ కూలీల యొక్క జీతాలకు సరిపోదు!


**అందువలన ఇది శాశ్వతమైనదిగా మరియు నిత్యమైనదిగానున్న స్మారక చిహ్నము అని నిశ్చయించుటకు స్పష్టమైన ఆధారమైయున్నది.**

ఈ గొప్ప పిరమిడ్ మెల్కీసెదకు ద్వారా నిర్మించబడినదని అనుకొనుచున్నారు. ఇతడు యాజకుడుగాను మరియు రాజుగాను నుండి అబ్రాహామును ఆశీర్వదించి మరియు అతని ద్వారా దశమభాగమును పొందుకున్నాడని **ఆదికాండం 14:18-20** నందు తెలియపరుస్తుంది.

ఈ గొప్ప గీజా పిరమిడ్ కూడా గణిత శాస్త్రం, భూగోళ శాస్త్రం మరియు ఖగోళ శాస్త్రములోని గొప్ప సూత్రాలను బోధిస్తున్నదని కనుగొనవచ్చును.

ప్రస్తుతం మనం దీని అనేకమైన జ్ఞానయుక్తమైన **"అద్భుతాలనుంచి"** కొన్నింటిని చూద్దాం.

# గణిత శాస్త్రం




ఈ గొప్ప పిరమిడ్ గణితశాస్త్ర మందు చాలా ముఖ్యమైన సూత్రాలలో ఒకటిగానున్న పై (π)అనే సమతుల్యమును వ్యక్తపరుస్తున్నది.

## ఈ పై అనగానేమి?


ఇది రెండు రాశుల సంబంధము అనగా వృత్తం యొక్క చుట్టుకొలత మరియు దాని వ్యాసమునకు మధ్య గల సంబంధమును తెలియపరచును.

గణిత శాస్త్రజ్ఞులు ఈ నిష్పత్తిని గ్రీకు అక్షరమాలలోని 16 వ అక్షరం పై గా గుర్తించారు.

**నేడు మనకు తెలుసు. దీని విలువ 3.141592 గా ఉంది.**

ఈ సూత్రమును మనుష్యుడు **క్రీస్తు శకం 6వ శతాబ్దంలో** కనుగొన్నాడు అనగా ఈ గొప్ప పిరమిడ్ నిర్మాణం ముగించిన **2700** సంవత్సరాల **తరువాత** కనుగొన్నాడు!

**వాస్తవానికి ఇది ఎంత అద్భుతం!!**





పిరమిడ్ యొక్క ఎత్తును నిష్పత్తి విలువగా తీసుకున్నట్లయితే, అందువలన ఏర్పడు ఒక వృత్తమును గీస్తే అది పిరమిడ్ యొక్క చుట్టుకొలతగానున్న నాలుగు అంచులను తాకుతుంది.

**ఈ కోణం 51°51'**

ఇది ఏకైక కోణంగా ఉంది, ఇది పిరమిడ్ నిర్మాణం నందు వాడబడిన కోణంగా బయలుపడుతుంది, అదే ఈ "π" సూత్రం!

## భూగోళ శాస్త్రం

ఈ గొప్ప పిరమిడ్ యొక్క స్థానాలు దాని నాలుగు మూలాలు నాలుగు దిక్కులను కనబరస్తున్నది లేక అందరూ నివ్వరబోయే విధముగా ఖచ్చితమైన దిక్సూచి స్థానాలను కలిగియున్నది!




ఈ  పిరమిడే గొప్ప నిర్మాణకుడిగా తన స్థానాలను కనుపరస్తున్నది, దిక్సూచి యొక్క నాలుగు స్థానాల దిశలను తెలియపరుస్తున్నది.

**ఈ గొప్ప పిరమిడును గూర్చిన నివ్వరబోయే మరొక సంగతిని మనం చూద్దాం!!**


భూమి గుండ్రంగాను మరియు వృత్తాకారంగాను ఉన్నదని మనకందరికీ తెలుసు. ఈ వాక్యంలో

**యెషయా 40:22**

ఇప్పుడు మనం ఒక వృత్తాన్ని గీయాలంటే మనకు ఒక వృత్తలేఖిని అవసరమైయున్నది. మనం వృత్తలేఖిని ఉపయోగించినప్పుడు అది ఒక బిందువుపై ఆధారపడుతుంది, అదే ఆ వృత్తం యొక్క కేంద్రబిందువు అవుతుంది.

**ప్రస్తుతం ఈ భూమి వృత్తాకారం గా ఉంటే దీనికి కూడా ఒక కేంద్ర బిందువు అవసరం.**

**ఆ కేంద్ర బిందువు ఏది లేక ఎక్కడ ఉన్నది?**




**అది మరి ఏదో కాదు గాని ఆ ముఖ్య స్థానంలోనే ఈ గొప్ప పిరమిడ్ నిలిచియున్నది!**


అవును! అందువలన ఇది అంతర్జాతీయ ధృవములగుండా పోవు రేఖాంశమునకు అనగా గ్రీన్విచ్ లేదా ప్యారిస్ రేఖాంశమునకు సరిపోతుంది.

ఈ గొప్ప పిరమిడ్ యొక్క ధ్రువ రేఖ ఎక్కువ భూ భాగమును మరియు తక్కువ సముద్రమును కలిగియున్నదని కూడా కనుగొంటాం.

అందువలన ఇది భూమి యొక్క సహజమైన సున్నా(౦) ధ్రువ రేఖగా ఉంది మరియు ప్రపంచ కాలమాన లెక్కింపు కొరకు దోహద పడుతున్నది.

అవును! నేడు లెక్కిస్తున్న గ్రీన్విచ్ మీన్ టైమ్(GMT) కంటే బాగుంది.

## గ్రీన్విచ్ నుంచి రేఖాంశం




మొత్తం ప్రపంచపు భూ సమతలం య్నెక్క భౌగోళిక కేంద్ర దిగువ ఐగుప్తు

మరియొక ఆసక్తికరమైన నిజం గమనించదగినది, ఏదనగా ఈ గొప్ప పిరమిడ్ భూమి యొక్క రెండు ప్రధాన భూ ప్రాంతాల మధ్య నెలకొల్పబడియున్నది. అది తూర్పు మధ్యధరా ప్రాంతం మరియు పడమర నున్న పశ్చిమ మధ్యధరా ప్రాంతంగా పిలువబడుతుంది.

**ఏ కోణం నుంచైనా ఈ గొప్ప పిరమిడ్ భూమి యొక్క చాలా ఖచ్చితమైన మధ్యస్థంగా ఉంది!!**

## ఖగోళ శాస్త్రం

సూర్యుని చుట్టూ భూమి ఒకసారి తిరగడానికి తీసుకొనే కాలపరిమాణమును ఒక సౌర సంవత్సరం అంటారు. పిరమిడ్ యొక్క మూలాధార భాగం పొడవు

లేక పిరమిడ్ స్థలం చుట్టూ ఉండే దూరం కొలువగా అది 365.242 "సాక్రడ్ మూరలు" లేక కచ్చితమైన ఒక సౌర సంవత్సరంతో సమానంగా ఉంది అని మొదటగా జాన్ టైలర్ అనే వ్యక్తి తెలియపరిచాడు!


**అందువలన పిరమిడ్ యొక్క ఒక చుట్టుకొలత మూరలలో భూమి సూర్యుని చుట్టూ ఒకసారి భ్రమించడానికి తీసుకొను కాలంతో లేక రోజులతో సమానంగా ఉందని తెలియపరుస్తున్నది.**

విలియం పెట్రీ అనే వ్యక్తి ఈ పిరమిడును ప్రతి 10 అడుగులు ఎక్కినకొలది నిలువుగా 9 అడుగుల పెరుగుదల ఉందని మొదటగా కనుగొన్నాడు !

ఇది అతనికి కొలతగా లేక కారణాంకముగా లేక పదికి ఘాతం తొమ్మిదిగా($10^9$) వచ్చింది. మరలా అతను పిరమిడ్ యొక్క ఎత్తు అంగులాలలో తీసుకొని 10 కి ఘాతం 9తో గుణించగా, భూమి నుంచి సూర్యునికి మధ్య గల దూరమును యాదృచ్ఛికంగా మైళ్లలో తెలియపరిచింది. అది 9,16,51,673 మైళ్లు [146.9 మిలియన్ కి.మీ.]

**పిరమిడ్ ఎత్తు X $10^9$**
**= 91,651,673 మైళ్లు**

**ఇలాంటి సందేహ పూరితమైన ఆలోచనలన్నింటికిని, గణిత శాస్త్రవేత్తలకు, ఖగోళ శాస్త్రవేత్తలకు, శాస్త్రజ్ఞులకు కూడా ఇది గొప్ప ఆశ్చర్యంగా ఉన్నది.**



మన భూమి మరియు విశ్వంను గూర్చినటువంటి అనేకమైన వాస్తవాలు మరియు గణాంకాలు ఆధునిక రహస్యాలను ప్రదర్శించు చున్నది. అందువలన ఇంత గొప్ప స్మారక చిహ్నమును రూపకల్పన చేసిన మరియు నిర్మించిన వ్యక్తి కేవలం ఊహాజనితంకాని వ్యక్తి అని తీవ్రమైన సందేహమునకు దారితీస్తున్నది.

## కావున ఈ "ఆధునిక రహస్యానికి" జవాబు ఏమిటి?

ప్రస్తుతం మనం జవాబు కొరకు దేవుని వాక్యాలలో మనం చదువు విధంగా పరిశీలిద్దాం.

### కీర్తనలు 118:22

**"ఇల్లు కట్టువారు నిషేధించిన రాయి మూలకు తలరాయి ఆయెను."**

మరొక వాక్యంలో చూద్దాం.

### యెషయా 28:16

**"ప్రభువగు యెహోవా ఈలాగున సెలవిచ్చుచున్నాడు సీయోనులో పునాదిగా రాతిని వేసినవాడను నేనే అది పరిశోధింపబడిన రాయి అమూల్యమైన తలరాయి బహు స్థిరమైన పునాదియైన మూలరాయియైయున్నది విశ్వసించువాడు కలవరపడడు."**

అవును! ఇచ్చుట ఈ రెండు వాక్యాలలోను ఒక రాయి అనగా "మూలరాయిని" "తలరాయిగాను" మరియు "పునాది రాయిగాను" పేర్కొనబడినది!!

## ప్రస్తుతం ఇది దేనిని సూచిస్తున్నది?

సాధారణమైన భవనాలలో "పునాది రాయి" ని "తలరాయి" గా పిలువరు లేక "తలరాయి" అంటే భవంతి పై స్థానంలో ఉండవలసినదే కానీ అడుగు భాగమున కాదు!

మరియు పై భాగాన ఉన్న "తలరాయిని" "పునాది రాయిగా" పిలువబడదు. ఎందుకనగా అది పునాది. అడుగు స్థానంలో ఉండును.

మరలా ఒక్క రాయి పునాది రాయిగా మాత్రమే కాకుండా తలరాయిగాను మరియు మూలరాయిగాను ఉన్నది. అయితే ఇది ఏ

రకమైన నిర్మాణాలలో ఉన్నది?

ఈనాటి ఆధునిక భవంతులలో దేనిలోను ఉండదు కానీ ఇది ఒకే ఒక రకమైన నిర్మాణంలో మాత్రమే ఉంది.

అవును! ఈ నిర్మాణం ఈలాగుననున్న ఒకే ఒక పిరమిడ్ నిర్మాణమును సూచిస్తున్నది. ఇందులో–

**1. పైన ఉన్న రాయే "మూలరాయి" మరియు "తల రాయి" కూడా**

**2. పైన ఉన్న రాయే భవంతి మొత్తానికి కూడా "పునాది రాయి". ఈ భవనం యొక్క ఆకారం పైనుంచి క్రింది వైపుగా ఉన్నది.**

కావున మనం చూచునదేమనగా ఈ పిరమిడ్ ఆకారమును మరియు నిర్మాణమును ఆత్మీయకముగా ఒకలోతైన సూచనగా లేఖనాలలో వుంది.

కానీ ప్రస్తుతం మనం ఈ గొప్ప పిరమిడును గూర్చినటువంటి నేరుగా చెప్పబడిన లేఖన వాక్యమునకు మాత్రం వెళ్దాం.

## యెషయా 19:19

**"ఆ దినమున ఐగుప్తుదేశము మధ్యను యెహోవాకు ఒక బలిపీఠమును దాని సరిహద్దునొద్ద యెహోవాకు ప్రతిష్ఠితమైన యొక స్తంభమును ఉండును."**

పై వాక్యము ప్రపంచంలోని 7 "వింతలలో" ఒకటైన పిరమిడ్ ను సూచిస్తే ఈ లేఖన వాక్యము ఐగుప్తు లోని దేవుని భవనపు అద్భుతం గురించి మాట్లాడుతున్నదా?

ఈ వాక్యములో చదివి చూద్దాం.

## యిర్మీయా 32:20


**"నీవు ఐగుప్తుదేశములో చేసినట్టు నేటివరకు ఇశ్రాయేలు వారి మధ్యను ఇతర మనుష్యుల మధ్యను సూచక క్రియలను మహత్కార్యములను చేయుచు నేటి వలె నీకు కీర్తి తెచ్చుకొనుచున్నావు."**

అవును! పై రెండు వాక్యాలు కూడా ఐగుప్తులోని వింతగా నున్న **గొప్ప గీజా పిరమిడ్** ను నేరుగా సూచిస్తున్నది.

ప్రస్తుతం మనం పేర్కొనబడిన స్థానమును చూద్దాం మరియు గుర్తిద్దాం.

**"ఐగుప్తు దేశము మధ్యను"**

ఐగుప్తు దేశం లోని గీజా పిరమిడ్ తటస్థమైన లేక మార్పులేని స్థితిని కలిగినదై సరిగ్గా ఐగుప్తునకు మధ్యలో ఉండి ఎగువ ఐగుప్తును మరియు దిగువ ఐగుప్తును విభజించునదై యున్నది.




ఈ గొప్ప పిరమిడ్ మధ్యస్థ పీఠభూమిపై స్థాపింపబడి గీజా లేదా గిజే అను పేరును పొందుకొనియున్నది.

**"దాని సరిహద్దు నొద్ద"**

ఈ భూగోళిక ఎంపిక రెండు విధాలుగాను మధ్యస్థంగా మరియు సరిహద్దుగాను కనిపిస్తుంది. ఇది ఇతర దేశములలో అన్వయిస్తే దీనంతటికీ ఇదే విరుద్ధమైనదిగా కనిపిస్తుంది కానీ ఐగుప్తు విషయంలో అలా కాదు!

ఈ సరిహద్దు ఐగుప్తును ఎగువ ఐగుప్తుగాను మరియు దిగువ ఐగుప్తుగాను రెండు భాగాలుగా విభజించునట్టి హద్దును సూచిస్తున్నది.

"గీజా" అను ఆంగ్ల పదం అరబిక్ నందు 'సరిహద్దు' అను అర్థమును కలిగియున్నది.

ఈ యొక్క గొప్ప పిరమిడ్ కచ్చితంగా స్థిరపరచబడి యున్నది, ఐగుప్తు మధ్యగానున్న విభాగించు "సరిహద్దు" అంచుపై కూడా మధ్యస్థంగా ఉంది.

**ఓ! ఎంత అద్భుతం!**

**ఈ లేఖన భాగం గొప్ప పిరమిడ్ యొక్క సరియైన ఖచ్చితమైన స్థానమును గుర్తిస్తున్నది.**

**అందువలన గొప్ప పిరమిడైన గీజా పిరమిడుకు ఈ లేఖన భాగం స్పష్టమైన భూగోళిక స్థానమును ఇస్తున్నది.**

ప్రస్తుతం ఈ లేఖనము నందు మరియొక భాగం కూడా పేర్కొనబడింది.

**యెషయా 19:20**

**"....యెహోవాకు సూచనగాను సాక్ష్యార్థముగాను ఉండును.."**

**సూచనగాను మరియు సాక్షార్థముగాను అని చెప్పబడినది దేనిని సూచిస్తున్నది?**

మనం ఒకదాని తరువాత మరొకటిగా ధ్యానించుకుందాం-

"సూచన" అను పదము " ఓత్ " (owth) అను హెబ్రీ పదము నుండి అనువదించబడినది. ఈ పదమునకు అర్థము "సూచన/ సంకేతము" లేక "ఆధారము" **(Strongs - Hebrew #226)**

ప్రస్తుతం "సైన్యములకు అధిపతియగు దేవునికి" ఈ గొప్ప పిరమిడ్ ఏ విధమైన ' సూచనగా' ఉన్నది.

ఇది నిర్మాణమందు విస్మయపరచు మహత్త్వమును కలిగి స్ఫూర్తిని ఇస్తున్నది మరియు ఇది జ్ఞాన నిల్వ నిలయం, విశ్వ సృష్టికర్త అయిన అదృశ్య దేవుని యొక్క ఉనికిని నిరూపించుచున్నది.

ప్రపంచంలోనే మధ్యస్తంగా నున్న ఇది ఒక నియమమును చెప్పుచున్నది.

**"మనుష్యుని సృష్టికర్త దేవుడే!"**

అవును! ఈ గొప్ప పిరమిడ్ సైన్యములకు అధిపతియగు దేవుని గూర్చి ఆశ్చర్యాన్ని కలిగించే "సూచనగా" ఉంది.

"సాక్ష్యార్థముగా" అను ఈ పదం "ఎడ్" (ed) అనే హెబ్రీ పదం నుండి తర్జుమా చేయబడింది. అనగా "భద్ర పరచు లేక సాక్ష్యము" అని అర్థం.

**(Hebrew - strong's #5707)**

**ప్రస్తుతం ఈ గొప్ప పిరమిడ్ "సైన్యములకు అధిపతియగు దేవునికి" ఏ విధమైన సాక్ష్యమును భరించుచున్నది?**

ఈ గొప్ప పిరమిడ్ భద్రపరచబడిన దానిని వహించుచున్నది లేక మానవాళి రక్షణ కొరకైన దేవుని ప్రణాళికకు "ఒక సాక్ష్యము"గా ఉన్నది, అతను దానిని పరిశుద్ధ గ్రంథములో వివరించియున్నాడు!

**ఇది విస్మయపరచుట లేదా? ఇది ఎలా సాధ్యము?**

ఇందులోని వివిధ మార్గ ద్వారాలు మరియు గదులు దాని సంబంధిత వివరములు మరియు దాని కొలతలు అన్నియు పరిశుద్ధ గ్రంథము నందు ఆదికాండము నుంచి ప్రకటన గ్రంథము వరకు కనుగొను విధంగా దేవుని దైవీక ప్రణాళిక యొక్క ఖచ్చితమైన ఆధారంగా ఉన్నది.

అవును! దేవుడు తమ దైవీక ప్రణాళిక యొక్క రెండవ సాక్ష్యమును రాయి(బండ) లో మానవునికి కల్పించాడు.!


బహుశా యేసుప్రభు తన హృదయ మందు ఈ గొప్ప పిరమిడ్ ను తలిచినప్పుడు అతను ఈ మాటలు చెప్పియున్నాడు.

**లూకా 19:40**

**"ఆయన వారిని చూచి - వీరు ఊరకుండినయెడల ఈ రాళ్లు కేకలు వేయునని మీతో చెప్పుచున్నాననెను."**

అవును! ఈ దృష్టాంతములలో పిరమిడ్ లో ఉన్నటువంటి మార్గ ద్వారాలు మరియు గదులు క్రింద గీయబడియున్నది పరిశుద్ధ గ్రంథం రాయిలో ఉన్నదని ఏదైతే చెప్పుచున్నదో అదే ఇది!

అవును!  ఈ భారీ రాళ్లన్నీ పరిశుద్ధ గ్రంథంలోని ఆదికాండం నుంచి ప్రకటన గ్రంథం వరకు పేర్కొనబడిన విధంగా మనుష్యుని కొరకైన గొప్ప దేవుని దైవిక ప్రణాళికను “కేకలు” వేస్తున్నది.




## పిరమిడ్ యొక్క అంతర్గత మార్గ భాగములు

మనము ఈ మార్గ భాగముల వివరణకు వెళ్లకముందు మరియు వాటి లక్షణాలను చూడకముందు మరో రెండు పదాలు యెషయా 19:19లో గొప్ప పిరమిడును గూర్చి పేర్కొనబడిన దానిని మనం నేర్చుకుందాం.

**“ఆ దినమున ఐగుప్తుదేశము మధ్యను యెహోవాకు ఒక బలిపీఠమును దాని సరిహద్దునొద్ద యెహోవాకు ప్రతిష్ఠితమైన యొక స్తంభమును ఉండును.”**

**ఇది దేనికి సూచన గా ఉన్నది?**

ప్రభువునకు ఏవిధముగా ఈ పిరమిడ్ “ఒక స్తంభముగాను” మరియు “ఒక బలిపీఠముగాను” ఉండును?

ఇప్పుడు చూద్దాం.

## 'స్తంభము' – ఏ విధంగా పిరమిడ్ "ఒక స్తంభముగా" పిలువబడును?

ఖచ్చితంగా ఇది ఒక స్తంభము కాదు కానీ ఇది భారీ స్మారక చిహ్నము!

కానీ మనం హెబ్రీ పదమును మరియు దాని అర్థమును ధ్యానించుట ద్వారా మనకు ఈ విషయమును అర్థం చేసుకొనుటకు సహాయకరముగా ఉండును.

ఇచ్చుట ఉపయోగించబడిన పదం **"matsebah"** మెత్సేబా **[strong's Hebrew - 4676]** అనగా **"column"** నిలువుగా గుండ్రంగా ఉన్న స్తంభం లేక "ఒక స్మారక రాయి" అని అర్థం.

మనం ఈ స్మారక రాయిని యుద్ధ వీరులకు మరియు అమరవీరులకు గుర్తుగా ఉంచుటను చూస్తుంటాం. ఇది అలాంటి ప్రజలను మరియు వారు చేసిన దానిని గుర్తుకుతెస్తుంది. అదేవిధంగా ఈ గొప్ప పిరమిడ్ కూడా గొప్ప సజీవుడగు అదృశ్య దేవునికి అనగా ఎవరిని గూర్చి ఈ వాక్యము చదువుతామో అతని కొరకు ఒక "స్మారకరాయిగా" లేదా స్తంభముగా ఉన్నది.

### 1 తిమోతి 6:16

**"సమీపింపరాని తేజస్సులో ఆయన మాత్రమే వసించుచు అమరత్వము గలవాడైయున్నాడు. మనుష్యులలో ఎవడును ఆయనను చూడలేదు, ఎవడును చూడనేరడు..."**

అవును! ఈ గొప్ప పిరమిడ్ దేవుని ఉనికికి, అతని ప్రభావమునకు మరియు ఘనతకు ఒక స్మారకరాయిగా ఉన్నది.

"ఒక బలిపీఠముగాను" –

బలిపీఠము అనునది బలి సమర్పణా స్థలముగా ఉన్నది.

- ఇత్తడి బలిపీఠంలో జంతువులను దహనబలిగా సమర్పిస్తారని నిర్గమ కాండము 40:29
- లేక పరిమళద్రవ్యములను ధూప వేదిక లో సమర్పిస్తారని నిర్గమకాండం 40:26-28 ఈ రెండును ప్రత్యక్ష గుడారము లో ఉండడం చూస్తాం.

**ఈ గొప్ప పిరమిడ్ ఇందులోనిది కాదు!**

**అయితే ఏ విధంగా ఇది "బలిపీఠం" అవుతుంది?**

ఇందులో పేర్కొనబడిన మూడవ విధమైన అర్పణను చూద్దాం.

**హెబ్రీ 13:15**

**"కాబట్టి ఆయనద్వారా మనము దేవునికి ఎల్లప్పుడును స్తుతియాగము చేయుదము, అనగా ఆయన నామమును ఒప్పుకొనుచు జిహ్వాఫలము అర్పించుదము."**

అవును! ఇది ప్రపంచములోని  సమస్త ప్రజలు దేవునికి ఎల్లప్పుడును స్తుతి యాగం చేయుచు సమర్పణ చేయు స్థలముగా ఉన్నది.

భూమి యందు సమస్త ప్రజలు పిరమిడ్ ను దర్శించినప్పుడు హృదయపూర్వకంగా స్తుతించెదరు.

గనుక అందులోనే అది దేవుని ఘనపరుస్తున్నది!

ప్రస్తుతం మనం పిరమిడ్ యొక్క మార్గ భాగములను మరియు దాని తీరుతెన్నులను లేక లక్షణాలను ధ్యానించుకుందాం.!

పిరమిడ్ యందు ఎటువంటి వ్రాతలు లేవు!

కానీ దీని అంతర్గత మార్గ భాగములు మరియు గదులు మానవాళి కొరకు దేవుడు చేసిన గొప్ప రక్షణ ప్రణాళికను గూర్చి మాట్లాడుతుంది మరియు బయలు పరుస్తుంది. ఏదైతే పరిశుద్ధ గ్రంథములో ఆదికాండం నుంచి ప్రకటన గ్రంథం వరకు బయలు పరచబడినదో  దానిని ఇది బయలు పరుస్తుంది.

ప్రస్తుతం ఇది ఎలాగో దీనితో ఆరంభించు కొని చూద్దాం.


## ప్రవేశము

ఈ గొప్ప పిరమిడ్‌కు ప్రవేశ ద్వారము భూ స్థాయి నుండి 50 అడుగుల ఎత్తులో కనుగొనబడింది.

ఈ ప్రవేశ ద్వారము అంత సులభంగా చాలాకాలం వరకు కనుగొనబడలేదు కానీ ఉన్నటువంటి ప్రవేశ ద్వారములు దొంగల ద్వారా నిధుల కోసం బలవంతముగా తెరవబడినవి మరియు ఒకరు పిరమిడ్ యొక్క ప్రవేశ

ద్వారములకు ప్రవేశించినప్పుడు కొంత
అసాధారణం సంభవిస్తుంది.!!

ఈ ప్రవేశ మార్గం మిమ్మల్ని చాలా క్రిందకు భూతల స్థాయి కన్నా చాలామట్టుకు క్రిందకు అనగా చాలా అడుగు భాగంలో ఉన్నటువంటి ఒక గొయ్యికి తీసుకెళుతుంది!




**అవును! దీనినే అవరోహణ మార్గము అంటారు.**

**ఇది దేనిని సూచిస్తున్నది?**

ఇది ఏదేను వనములో పరిపూర్ణ స్థితిలో సృష్టించబడిన మానవుడు –చాలా త్వరగా వెనువెంటనే తమ అడుగులు క్రింది వైపుగా పాపమునకు తీసుకు వెళ్లుటను సూచిస్తుంది మరియు ఆ మార్గం “ గొయ్యి” సూచించిన విధంగా మరణమునకు నడిపిస్తుంది.

ఇందులో ఈ విషయం వెల్లడి చేయబడుటను మనం కనుగొంటాం.

## రోమా 5:12

**“ఇట్లుండగా ఒక మనుష్యునిద్వారా పాపమును, పాపముద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో, మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్తమాయెను.”**

అవును! “ఒక్క మనుష్యుడగు ఆదాము” ద్వారా ప్రారంభమైన మానవుని జీవితం క్రింది వైపుగా, పతనం వైపుగా సాగుటను ఈ చిత్రపటం సూచిస్తున్నది.

భూస్థాయి నుంచి పైకి 50 అడుగుల ఎత్తులో ఉండుట ఈ క్రింది వాక్యంలో చదువు విధముగా దేవుడు మానవుని సృష్టించినప్పుడు ఆయన

ఉన్న మహిమను సూచిస్తుంది.

**ఆదికాండము 1:26**

**"దేవుడు మన స్వరూపమందు మన పోలికె చొప్పున నరులను చేయుదము వారుసముద్రపు చేపలను ఆకాశ పక్షులను పశువులను సమస్త భూమిని భూమిమీద ప్రాకు ప్రతి జంతువును ఏలుదురుగాకనియు పలికెను."**


అవును! ఏదేను తోటలో మానవుడు సృష్టించబడిన అప్పుడు అతను భూమి మీద మిగిలిన అన్ని సృష్టిలోను ఉన్నతముగా సృష్టించబడ్డాడు.

భూ స్థాయి సమానమైన ఉనికిని కలిగిన భూలోకంలో సృష్టించబడిన ఇతరమైన వాటిని అనగా పక్షులు, జంతువులు, చేపలు మొదలగు వాటి స్థితిని సూచిస్తున్నది.

ఇచ్చట మానవుని సృష్టించిన శరీరంలోనూ మరియు ఇతరమైనవి సృష్టించబడిన శరీరములోను చాలా వ్యత్యాసం ఉన్నది.

కానీ  అందువలన అతను త్వరగా పాపం లో పడిపోయాడని మనం చూస్తాం.

## అవరోహణ మార్గము



ఇది మానవుని పతనమును సూచిస్తున్నది మరియు ఏటవాలుగా కొనసాగడం పాపపు స్థాయి పెరగడాన్ని దుర్మార్గమును సూచిస్తున్నది.

ఈ "మార్గమే" మొదటగా ఆదాము ద్వారా తెరవబడింది మరియు ఆయనతోపాటు మానవజాతి అంతయు ఆ మార్గముననే కొనసాగుతున్నది.

ఈ మార్గము కూడా పరిశుద్ధ గ్రంథములో పిలువబడే విశాల మార్గమును (మత్తయి 7:13) సూచిస్తున్నది.

అవరోహణ మార్గ భాగము యొక్క చివరి అంతమునకు మనం వచ్చాం. ఆ స్థలం గొయ్యి లేదా గుంత అని పిలువబడుతుంది.




ఇది అవరోహణ మార్గ భాగము యొక్క అంతము. ఇది పరిశుద్ధ గ్రంథముతో సరియైన పొందికను కలిగియున్నది. అనగా విశాల మార్గము యొక్క అంతమును సూచిస్తున్నది.

**మత్తయి 7:13**

**"...నాశనమునకు పోవు ద్వారము వెడల్పును ఆ దారి విశాలమునై యున్నది,"**

ఇచ్చట నాశనము అనునది పాపపు – అంతమును మరణమును(రోమా 6:23) గూర్చి పలుకుచున్నది.

**కీర్తనలు 55:23**

**"దేవా, నాశనకూపములో నీవు వారిని పడవేయుదువు రక్తాపరాధులును వంచకులును సగముకాలమైన బ్రదుకరు. నేనైతే నీయందు నమ్మికయుంచి యున్నాను."**

మరలా క్రింది వాక్యంలో కూడా–


**యెషయా 38:18**

**"పాతాళమున నీకు స్తుతి కలుగదు మృతి నీకు కృతజ్ఞతా స్తుతి చెల్లింపదు సమాధిలోనికి దిగువారు నీ సత్యమును ఆశ్రయించరు."**

అవును! మరణం అనునది ఒక "పాతాళం" లేక "సమాధి" మరియు "నరకం" అనునది కూడా పరిశుద్ధ గ్రంథంలో మరణ

స్థితిగా చెప్పబడుచున్నది.

ప్రస్తుతం ఒకరు ఈ అవరోహణ మార్గ భాగం వెంబడి క్రిందకు కొంత దూరం వెళ్లినప్పుడు మొదటగా ఆరోహణ మార్గ భాగం వస్తుంది.




ఈ మార్గ భాగము "అవరోహణ మార్గం" నుండి తప్పించుకునే మార్గంగా కనిపిస్తుంది

**ఇది దేనిని సూచిస్తున్నది?**

ఇది మొదటగా మరణం నుండి తప్పించుకొనుటకు మానవాళికి గల మొదటి అవకాశమును సూచిస్తున్నది.

అది ధర్మశాస్త్రం. ఇశ్రాయేలీయులకు ధర్మశాస్త్రమును అనుసరించిన వారికందరికీ జీవము దొరుకుతుందని దేవుడు వాగ్దానం చేసియున్నాడు. దీనిని ఈ క్రింది వాక్యాల ద్వారా చదువుకుందాం

**లేవియకాండం 18:5/ గలతీయులకు 3:12 – "మీరు...వాటిని గైకొనువాడు వాటివలన బ్రదుకును..."**

**అయితే మనం ఏమి చూస్తాం?**

అక్కడ ఈ ఆరోహణ మార్గం పూర్తిగా "ఎర్రగా నున్న చలువరాతితో" మూయబడి నిషేధించబడి ఉన్నది.
ఏ ఒక్కరు ప్రవేశించడానికి అనుమతి లేదు.

అందువలన ఇది సరిగ్గా జీవపు మార్గంగా కనిపిస్తున్నది కానీ వాస్తవానికి జీవపు మార్గం కాదని మనం ఇందులో చదువుతాం.

## రోమీయులకు 7:10

**"అప్పుడు జీవార్థమైన ఆజ్ఞ నాకు మరణార్థమైనట్టు కనబడెను."**

**ఈ "ఎర్రటి చలువరాతి మూత" ఏమిటి?**

ఇది ఏదో ఒక దైవత్వమును సూచిస్తున్నది, ఎర్రటి చలువ రాయిని రాజు గారి గది యందు, దాని ముందు ఉన్నటువంటి గది యందు రాతి భాగములను కనుగొంటాం.

అవును! ఇది దేవుని దైవత్వము మరియు నీతి యందు పరిపూర్ణతను అనగా సరియైన ధర్మ శాస్త్రమును సూచిస్తున్నది.!!

కానీ దేవుడు ఖచ్చితమైన ధర్మశాస్త్రమును అపరిపూర్ణమైన ఇశ్రాయేలీయులు గైకొన లేదు అందువలన ఈ మార్గ భాగము ఇశ్రాయేలీయుల ద్వారా అనుగ్రహించబడినది ధర్మశాస్త్ర మార్గమును సూచిస్తున్నది.

**–ఒక మార్గము అది నిజం మార్గము కాదు!**

**ప్రస్తుతం ఇశ్రాయేలీయులు ధర్మశాస్త్రపు మార్గంలో నడిచారా?**

అవును ! అందువలన ఈ మార్గ భాగము క్షీణించునదిగాను, అధిరోహించడానికి చాలా అసౌకర్యంగాను ఉన్నది ఇది దేవుని న్యాయప్రమాణమును కలిగిన ఇశ్రాయేలీయులు అందులో సరిగ్గా నడవాలని వారి ప్రయత్నమును, అసౌకర్యమైన బంధకంగా చెప్పడం సరియైన పోలికగా సూచిస్తున్నది. ఇందులో మనం చదువు విధంగా.....

**గలతీ 4:24,25**

**"ఈ హాగరు అనునది అరబిదేశములో ఉన్న సీనాయి కొండయే. ప్రస్తుతమందున్న యెరూషలేము దాని పిల్లలతోకూడ దాస్యమందున్నది గనుక ఆ నిబంధన దానికి**

అవును! అందువలన ఇశ్రాయేలీయుల పిల్లలు ధర్మశాస్త్రమునకు లేక నిబంధనలకు బానిసలుగా ఉన్నారు.

**అయితే ప్రస్తుతం అవరోహణ మార్గభాగం నుంచి బయటకి వెళ్ళుటకు మరి ఏదైనా మార్గం ఉన్నదా?**

అవును! అవరోహణ మార్గం వెంబడి మరికొంత క్రింది భాగం నుండి పైకి వెళ్ళుటకు ఒక మార్గం వున్నది దానికే "నునుపైన సన్నని" మార్గం అంటారు. ఇది తెరవబడి, మార్గమును కలిగినదై పై దిశాగా నడిపిస్తుంది.

## నునుపైన సన్నని మార్గం

నునుపైన సన్నని మార్గం మాత్రమే అవరోహణా మార్గం నుండి బయటకు దారిని కలిగిన మార్గం.

**ఇది దేనిని చిత్రీకరిస్తుంది?**

ఇది సమస్తమానవాలికి తమ పాప మార్గం నుండి మరియు మరణం నుండి రక్షణ మార్గం ఇది ఒక్కటే అని మనకు చిత్రీకరిస్తున్నది.

ఈ మార్గమునే ఈ వాక్యభాగంలో చదువుదాం-

**అపో. కార్య. 4:12**

**"మరి ఎవనివలనను రక్షణ కలుగదు ఈ నామముననే మనము రక్షణ పొందవలెనుగాని, ఆకాశముక్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము."**

అవును! ఆ మార్గం యేసే. అందుకే ఆయన చెప్పాడు.

**యోహాను 14:6 - "..నేనే మార్గమును..."**

అందువలన ఈ "నునుపైన సన్నని" మార్గం సూచిస్తున్నది సమస్త మానవాలికి ఒకే ఒక రక్షణ మార్గంగా వున్న యేసుని ఎవరైతే తన్ను విశ్వాసముంచుతారో వారికందరికి జీవం ఇస్తాడు. అతనే ఇందులో చెప్పాడు...

**యోహాను 11:25,26 – "అందుకు యేసు – నేనే పునరుత్థానమును జీవమునై యున్నానుబీ..."**

ప్రస్తుతం ఈ నునుపైన సన్నని మార్గం పైకి వెళ్లి కొంత భాగం చదునుగా వున్న స్థలానికి వెళ్తుంది దానికే చిన్న "చలవ గుహ" అంటారు.

**ఇదియేమిటి? మరియు ఇది దేనిని సూచిస్తున్నది?**

చుద్దాం–

## చిన్న చలువ గుహ

ఇది "నునుపైన సన్నని" మార్గముగుండా, కొంత దూరంలో సరిగ్గా భూస్థాయికి ఎత్తులో కనబడుతుంది. ఇది తెరువబడినదిగా వుండి చాలా చిన్నదై విశ్రమించునదిగా వుండి పైకి "చీల్చబడిన" లేదా "తెరవబడిన" మార్గం వలె కనబడుతుంది.

**ఇది దేనిని సూచిస్తున్నది?**

ఇది యేసుప్రభువు గారి మరణమును సూచిస్తున్నది. కల్వరి సిలువపై "అందరికొరకు విమోచనక్రయధనంగా" (1 తిమోతి 2:6) మరణించాడు.

అతని మరణం ద్వారా దేవుని వాక్యము నెరవేరింది. ఈ వాక్యం

**హోషేయా 13:14**

**"అయినను పాతాళ వశములోనుండి నేను వారిని విమోచింతును మృత్యువు నుండి వారిని రక్షింతును...."**

అవును! అందువలన యేసు సిలువపై మరణించాడు. ఇతని మరణం మానవాళి నాశనమును నిరాకరిస్తుంది.

"జీవమునకు జీవము" అని మనం తెలుసుకున్నవిధముగా మానవాళి అంతయు విమోచించబడ్డారు!

అందువలన ఇందులో చదువుకుంటాం.

**2 తిమోతి 1:10**

**"క్రీస్తు యేసను మన రక్షకుని ప్రత్యక్షతవలన.... మరణమును నిరర్థకము చేసి ..."**

ప్రస్తుతం ఈ చిన్న "చలువ గుహ" పూజాభావంతో స్మరించుకొనే స్థలమును సూచిస్తున్నది. దీనిని మనం రోమన్ క్యాథలిక్ సంఘాలలో ప్రాంగణాలలో

కనుగొనవచ్చు. ఇక్కడికి ప్రజలు వచ్చి తలపోయుచూ ప్రార్థించుకుంటారు.

అదేవిధంగా "గ్రొట్టో లేక చిన్న చలువ గుహ" కూడ కలవరిని నిత్యత్వమూ తలచునదిగా వుంది మరియు అదేమనగా క్రీ.శ.33 ఏప్రియల్ నెల 3వ తేదిన శుక్రవారం మన యజమానుడు లేక బోధకుడు మరణించాడు గనుక మనం జీవిస్తున్నాం!

ఇంకా చిన్న చలువ గుహ తరువాత ఈ మార్గపు భాగము పైదిశగా వ్యాపించి రెండు దిక్కులవైపుగా వ్యాపించి వుందని మనం చూస్తాం. ఇది రెండు రక్షణలను సూచిస్తున్నది.

–ఒకటి పరలోకమునకు సంబంధించినది మరియొకటి భూలోకమునకు సంబంధించినది. వీటిని గూర్చి మనం ఇందులో చదువుదాం.

**2 తిమోతి 1:10**

**"...ఆ క్రీస్తుయేసు, మరణమును నిరర్థకము చేసి జీవమును అక్షయతను సువార్తవలన వెలుగులోనికి తెచ్చెను."**

అవును! ఈ రెండు లక్ష్యాలు లేక గురి రెండు రక్షణలను సూచిస్తున్నది.

"జీవం":– ఇది భూలోకపు రక్షణ (1 తిమోతి 2:3–4) దీనికి రాణిగారి గది సంకేతముగా నున్నది.

"అక్షయత":– ఇది పరలోకపు రక్షణ (రోమా 2:7) దీనికి రాజుగారి గది సంకేతముగా నున్నది.


ఈ ఆరోహణ మార్గభాగం చిన్నచలువ గుహ నుంచి పైకి వెళుతూ రెండు మార్గాల వద్ద జత కలుస్తుంది లేక ఈ మార్గభాగం రెండు గదులకు నడిపిస్తుంది.

ప్రస్తుతం ఆ మార్గంలో ప్రవేశించి, ఈ మార్గభాగములను ధ్యానించుకుందాం.

## గొప్ప ఆహ్లాదమైన మార్గం

రాజుగారి గదికి వెళ్లు మార్గములో మనం ప్రవేశించినప్పుడు మొదటగా ఈ మార్గం ద్వారా వస్తుంది. దీనినే "గొప్ప ఆహ్లాదమైన మార్గం" అని అంటారు.

ఇది మిగిలిన వాటితో పోల్చుకుంటే చాలా పెద్ద ఆరోహణ మార్గ భాగం,




**ఇది 28 అడుగుల ఎత్తును, 155 అడుగుల పొడవు మరియు 6 అడుగుల వెడల్పు కలిగినటువంటి విశాలమైన పెద్ద ప్రదేశం.!**

అందుకే దీనిని గొప్ప "ఆహ్లాదమైన మార్గమని" సరిగ్గా పిలుస్తున్నాం. ఈ పిరమిడు నందు ఇలాంటి వెడల్పైన స్థలం మరి ఏ ఇతర మార్గ భాగాలలోను లేదు.

**ఇది దేనిని సూచిస్తున్నది?**

ఇది ఈ సువార్త యుగంలోని "పరలోకపు పిలుపును" సూచిస్తున్నది. హెబ్రీయులకు 3:1 మరియు గలతీయులకు 5:1,13 – **"ఈ స్వాతంత్ర్యము అనుగ్రహించి క్రీస్తు మనలను స్వతంత్రులనుగా చేసియున్నాడు."**

మరియు ఇది "స్వాతంత్రము" లేదా "స్వేచ్ఛను" సూచిస్తున్నది.

అవును! గొప్ప ఆహ్లాదమైన మార్గం క్రైస్తవుల పిలుపును మరియు క్రైస్తవుని ఎదుగుదలలో మొదటి మూడు దశలోని "పిలువబడిన" స్థితికి సరియైన పొందికగా ఉంది.

ఇది క్రీస్తులో నమ్మకం ఉంచిన స్థితిని తెలుపుతున్నది. ఇలాంటి వారినే 'విశ్వాసులు' అని అంటారు.

బహుశా ఇచ్చట స్వాతంత్రం యొక్క గొప్ప విషయం ఏమిటంటే ఒకరి పాపము క్షమించబడడం మరియు విశ్వాసమందు నీతిమంతులగుట ద్వారా ప్రార్థనలో దేవుని సమీపించడానికి అవకాశం ఉన్నదని ఇందులో చదువు కొనవచ్చు.

**రోమీయులకు 5:1**

**"కాబట్టి విశ్వాసమూలమున మనము నీతిమంతులముగా తీర్చబడి, మన ప్రభువైన యేసుక్రీస్తుద్వారా దేవునితో సమాధానము కలిగియుందము."**

అవును! మన పాపములకు క్షమాపణ పొందుకోవడం గొప్ప ఆశీర్వాదం.

**ప్రస్తుతం మరియొక సంగతిని గుర్తించుదాం !-**

చిన్న "చలువ గుహ" ద్వారా వెళ్తున్న ఈ "నునుపైన సన్నని" మార్గ భాగం ఈ "గొప్ప ఆహ్లాదమైన" మార్గమునకు ప్రవేశించడానికి నడిపించునప్పుడు మనం చూసిన దేమనగా ఇరుకైన మరియు వంకరలు గల పరిస్థితులను కలిగిన "ఆరోహణ మార్గ భాగం" కూడా గొప్ప ఆహ్లాదమైన మార్గమునకు ప్రవేశించడానికి నడిపిస్తుంది!

**అది దేనికి సంకేతముగా ఉన్నది?**

ఇది అపోస్తలుడైన పౌలు క్రింది వాక్యం లో చెప్పిన మాటలకు సరైన సామరస్యమును సూచిస్తున్నది. **గలతీయులకు 3:24 – "...క్రీస్తు నొద్దకు మనలను నడిపించుటకు ధర్మశాస్త్రము మనకు బాలశిక్షకుడాయెను."**

అవును! ఈ ఖచ్చితమైనటువంటి ధర్మశాస్త్రం యూదులకు నిర్బంధంగా లేక కట్టుబాట్లుగా ఉండి వారు రక్షకుడిని కనుగొనడానికి మరియు బహిర్గతమగు మార్గమును అన్వేషించుటకు హేతువైనది.

మరియు ఆ మార్గమే యేసు అనే వ్యక్తిలో ఉన్నదని అతని మాటల్లో మనం చదువుకుంటాం.

**మత్తయి 11:28-30 – "ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్తమైనవారలారా, నా యొద్దకు రండి నేను మీకు విశ్రాంతి కలుగజేతును."**

అందువలన ఇరుకుగాను అసౌకర్యంతో కూడిన ఆరోహణ మార్గ భాగం గొప్ప ఆహ్లాదమైన మార్గంవైపు నడిపించుట అనునది "క్రీస్తును విశ్వసించుటకు" తేబడిన యూదులను సూచిస్తున్నది.

**అవును! వాస్తవానికి ఇది మొదటగా ఈ గొప్ప ఆహ్లాదకరమైన మార్గమునకు ప్రవేశించిన యూదులే!**

ఇశ్రాయేలుదేశంలో యూదులు మాత్రమే మొదటగా యేసుప్రభుపై తమ విశ్వాసమును ఉంచారు. 12 అపోస్తలులలో కూడా యూదులు మరియు అదేవిధంగా మిగిలిన ఆదిమ శిష్యులు కూడా పెంతెకొస్తు దినాలలో మేడగదిలో కూడుకొనినవారు!

ప్రస్తుతం ఈ గొప్ప ఆహ్లాదకరమైన మార్గమును గూర్చి మరింతగా ధ్యానించుకుందాం. ఇది నిటారుగా ఉంది, క్రిందకు జారు విధంగా ఉంది మరియు ఈ మార్గం పైకి ఎక్కుటకు అనువుగా పట్టుకొనుటకు ఏదో ఒక ప్రక్కకు “రంధ్రములు” కలిగియున్నది.

ఈ రోజుల్లో యాత్రికులకొరకు వారు పడిపోకుండా ఉండడానికి, సహాయకరంగా పట్టుకోవడానికి చేతి కడ్డీలను అమర్చి ఉన్నారు, కానీ దీని అసలైన స్థితి యందు వాలుగా ఉన్న ఈ మార్గ భాగంలో రంధ్రాలు మాత్రమే తొలచబడి ఉండేవి.

ఈ గొప్ప ఆహ్లాదకరమైన మార్గం పైభాగం మరియు ముగింపు వద్ద “అగ్ర గదికి” నడిపించేటువంటి ఒక వేదికగా నున్న “గొప్ప మెట్టు” అని పిలువబడిన చోటుకు నడిపిస్తుంది.

## ఇది దేనిని సూచిస్తున్నది?

ఈ చిత్రము క్రైస్తవుల యొక్క ముందు నడక “విశ్వాసము ద్వారానే” తప్ప “వెలి చూపు వలన” కాదు అని మనం క్రింది వాక్యంలో చదువుతాం.

**2 కొరింథీ 5:6**

**“వెలి చూపువలన కాక విశ్వాసమువలననే నడుచుకొనుచున్నాము.”**

తరచుగా అంతరాల వద్దనున్న ఈ “రంధ్రాలు” ప్రతిరోజు దేవుని సంరక్షణను అతని వాక్యాల ద్వారా మరియు అనుభవాల ద్వారా దేవుని ప్రణాళిక యొక్క జ్ఞానంలో ఆశించిన విధంగా పరిశుద్ధ గ్రంథమును ధ్యానించుట ద్వారా అతని వాగ్దానమును కలిగినవారని క్రైస్తవులుగా “పిలువబడిన” ఎదుగుదల కలిగిన వారిని సూచిస్తున్నది.

ఈ “గొప్ప ఆహ్లాదకరమైన” మార్గమందు పైకి వెళ్ళుటకు “విశ్వాసుల” ఎదుగుదలను మరియు అందులో కొనసాగినట్లు అయితే, అది క్రైస్తవ ఆహ్వానము మరియు భాగ్యమును అర్థం చేసుకొనుటకు విశ్వాసులుగా మాత్రమే ఉండుటకు కాదు గాని, విశ్వాసంతో మరింత ముందుకు అనుచరులుగా వెళ్లడానిని సూచిస్తుందని ఈ క్రింది వాక్యంలో చదువుతాం.

**ఫిలిప్పీ 1:30/ రోమా 12:1/ 1 పేతురు 2:21**

**“క్రీస్తునందు విశ్వాసముంచుటయే గాక ఆయన పక్షమున మీకు శ్రమపడుటయు ఆయన పక్షమున మీకు అనుగ్రహింపబడెను.”**

**“కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యతనుబట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది.”**

**“క్రీస్తుకూడ మీకొరకు బాధపడి, మీరు తన అడుగుజాడలనుబట్టి నడుచుకొనునట్లు మీకు మాదిరి యుంచిపోయెను.”**

అవును! క్రైస్తవ జీవితం యొక్క రెండు మెట్లను ఈ గొప్ప మెట్టు మరియు అగ్రగది సూచిస్తున్నది!

## గొప్ప మెట్టు మరియు అగ్రగది

అగ్ర గదికి ప్రవేశించుటకు ప్రవేశ వేదికగా ఉన్న దానినే **గొప్ప మెట్టు** అని అంటారు. ఒక్కసారి **వెనకకు చూచినట్లయితే** కనబడుదాని నుంచి అనగా

1. **గొప్ప ఆహ్లాదంగా క్రింది వైపుగా ఉండే మార్గం** అంతయు నిర్దేశించిన టువంటి క్రైస్తవుడు తన పిలుపును వెనుదిరిగి చూడగలడు మరియు విశ్వాసిగానున్న తన జీవితమును మరియు మార్గం అంతటిలోనూ దేవుని సంరక్షణను మరియు ఆలోచనలను లేక సూచనలను చూడగలడు అని సూచిస్తుంది.

2. **ఇంకా కిందికి ఒకరు చలువరాతితో మూత వేయబడియున్న మొదటి**

**ఆరోహణ మార్గ** భాగమును చూడగలరు. ఇది సూచిస్తున్నది ఏమనగా ఇశ్రాయేలు దేశం వారికి ధర్మశాస్త్ర మూలముగా ఎన్నడు అనుగ్రహించబడని ఒక గొప్ప అవకాశమునకు తనను పిలిచెను అని చూడగలడు.!!

**3.మరియు మనం చూసినట్లయితే గొప్ప ఆహ్లాదమైన మార్గం** యొక్క ప్రవేశంలో నున్నని సన్నని మార్గం తెరవబడి ఉండడం చూడగలం మరియు ఇది ఈ అవకాశమును ఏసుప్రభు ఏలాగు తనకు తెరిచాడో గుర్తుకు తెస్తుంది మరియు **ఏసుప్రభు గారు పరలోకపు తండ్రికి పూర్తి విధేయత కలిగియుండి తన మాదిరిని** పరిగణలోనికి తీసుకోవడానికి గుర్తుకు తెస్తుంది.

4.మరియు చివరిగా ఆటలు అవరోహణ మార్గమును గూర్చి అనగా ఎర్రటి చలువరాతితో మూత వేయబడిన మార్గ భాగమును గూర్చి ఆలోచించునదేమనగా పందెమందు మరణ వార్త ఏ మార్గం ద్వారానైనను సంభవిస్తుందని గ్రహిస్తాడు మరియు అతనికున్న గొప్ప అవకాశమును లేక భాగ్యమును ప్రభువుతో మరణించుటకు ఉన్నదని ఈ క్రింది వాక్యం లో ఉన్న విధంగా గ్రహిస్తాడు.

**2 తిమోతి 2:11 – "...మనమాయనతోకూడ చనిపోయినవారమైతే..."**

అవును! యేసు ప్రభు గారి మాదిరి, అదే విధమైన పద్ధతిలో అనగా త్యాగ భరితమైన మరణముగా మరణించుటకు!!

అందువలన "పిలువబడిన" క్రైస్తవులు తామే తమ యొక్క తీర్మానము వద్ద పరిశీలించుకుంటారు, ఇందులో ప్రభువు ద్వారా వివరించబడిన విధంగా...

**లూకా 14:28**

**"మీలో ఎవడైనను ఒక గోపురము కట్టింపవలెనని యుంటే దానికొనసాగించుటకు కావలసినది తనయొద్ద ఉన్నదోలేదో అని మొదట కూర్చుండి తగులుబడి లెక్కచూచుకొనడా?"**

**అవును! ఇది ఎంత గొప్ప మెట్టును సూచిస్తున్నది!!**


## ఒక తీర్మాన సమయం!

ప్రస్తుతం మనం రాజుగారి గది వైపుగా ముందుకు అడుగులు వేస్తే అవి మూడు మెట్లుగా ఉంది. అది యేసు ప్రభు గారి "తరువాత వచ్చు వారికందరికీ ఆయన" యొక్క క్రింది మాటలను సూచిస్తున్నది.

"తన్ను తాను ఉపేక్షించుకొని".... (1)

"తన సిలువ నెత్తుకొని"..... (2)

"నన్ను వెంబడింపవలెను"..... (3)




ఈ అగ్రగదిలో ఒకరు తప్పనిసరిగా చిత్రపటంలో చూపబడినవిధంగా మూడు మార్లు క్రిందకు వంగాలి. ప్రస్తుతం అది దేని సూచిస్తుందని చూద్దాం.

**1.** ఈ మొదటి సారి క్రిందకు వంగడం అనునది "స్వీయ-తిరస్కరణా" స్థితిని సూచిస్తున్నది అనగా సమస్త భూలోక ఆశలను మరియు లక్ష్యాలను స్వతహాగా పక్కన ఉంచడం, ఒకరు దేవుని చిత్తాన్ని చేయాలనుకొనుటకు ముందే (రోమా 12:2) వాటిని విడిచి పెట్టడాన్ని సూచిస్తున్నది.

మరియు ఇది పరిశుద్ధ గ్రంథం యొక్క "ఒకే బాప్తిస్మము" (ఎఫెసీ 4:5) మరియు నీటిలో మునగడం ద్వారా ప్రతిష్ఠితం యొక్క అంకితమును, జీవితం సమర్పణకు ఈ లోకానుసారమైన అవకాశములను వదులుకొనుటను సూచిస్తున్నది.

**2.** మొదటి సారి "క్రిందకు వంగి" లేచిన తరువాత ఒకరు ఎర్రని చలువ రాయి ముందు వున్న సుమారు 21 అంగులాల స్థలంలో నిలబడవచ్చు. "ఈ ఎర్రటి చలువ రాయి" రెండవ సారి "క్రిందకు వంగి" లేచు స్థలంలో

**ఈ "ఎర్రటి చలువ రాయి" దేనిని సూచిస్తుంది?**

ఇది దేవుని దైవీక ప్రణాళికను సూచిస్తున్నది. ఒకరు తన సొంత చిత్తమును ఖండించుకొని/తృనీకరించుకొనిన తరువాతనే క్రైస్తవుడు గ్రహిస్తాడు. మరియు "సిలువ" ను తన చిత్తంగా తీసుకుంటాడు.!

అవును! ఈ ఎర్రటి చలువ రాతి క్రిందకు వంగడం "తన సిలువను ఎత్తుకొని" అను ఈ ఆజ్ఞకు విధేయత చూపడాన్ని సూచిస్తుంది.

అవును! ఎక్కడైతే ప్రతిష్ఠితమైనవారు నిజంగా మోసుకొస్తారో దానిని ఇచ్చట "తొలి కదలిక స్థితి" అని అంటారు.


**3.** ఈ ఎర్రటి చలువరాతి "క్రింద వంగి" లేచిన తర్వాత ఒకరు అగ్రగది యొక్క పెద్ద విశాలమైన భాగమునకు వస్తారు.
ఈ ప్రదేశం సూచిస్తున్నది నూతన సృష్టి క్రైస్తవ జీవితమును ఎవరైతే పూర్తిగా అంకిత భావంతో దేవుని చిత్తమును చేయుటకు కలిగిన వారిలో పూర్తిగా సమర్పణ / ప్రతిష్ఠితం చేసుకున్న వారిని,

ఎవరైతే యేసు ప్రభుని అనుసరిస్తారో అనగా అతని బోధలను, అతని మాదిరిని మరియు తుదకు అవసరమైతే అతన్ని మరణమును కూడా అనుసరించువారు. ఈ మరణానికి వెళ్లు స్థితి సూచిస్తున్నది మూడవ సారి క్రిందకు వ్రంగి లేవడం. దీని తరువాత రాజు గారి గది వైపునకు నడిపిస్తుంది.

## రాజుగారి గది

మూడు గదులలో ఇదియే ఉన్నతమైనది. మరియు మొత్తం ఎర్రటి చలువరాతితో నిర్మించబడింది. మరియు ఇందులో ఒకే ఒక్క వస్తువు మాత్రమే వుంది. అది తెరువబడినదై విలువైన వస్తువులు దాచే పెట్టె!

**దేవుడు ఈ గొప్ప సంగతిని ఎంతో సాధారణముగా నిర్మించియున్నాడు!**




ఈ రాజు గది, మానవునికి ముందెన్నడు కల్పించని అవకాశం(offer) ఉన్నతమైన జీవమును దేవుడు సమర్పించాడని సూచిస్తున్నది.

ఈ మొత్తం "ఎర్రటి చలువరాయి" సూచిస్తున్నది దైవీకమును!

ఈ రక్షణ పరలోక రక్షణగా – వుండబోతుంది దైవీక స్వభావంను పొందుకొనుటకు, యేసుప్రభువుని వెంబడిస్తున్న సమస్త విశ్వాసులకు చేసిన వాగ్దానం ప్రకారం ఇందులో చూచు విధంగా.

**2 పేతురు 1:4 / ప్రకటన 2:10**

**"ఆ మహిమ గుణాతిశయములనుబట్టి ఆయన మనకు అమూల్యములును అత్యధికములునైన వాగ్దానములను అనుగ్రహించియున్నాడు..., దేవస్వభావమునందు పాలివారగునట్లు వాటిని అనుగ్రహించెను."**

**"...ప్రాణాపాయము వచ్చిననునమ్మకముగా ఉండుము నేను నీకు జీవకిరీటమిచ్చెదను."**

**ఈ మూతలేని "తెరువబడియున్న" విలువైన వస్తువులు "దాచె పెట్టె" అనగా యేమిటి?**

ఇది ఎవరైతే మరణ కవచం కల్గిన వారై దైవిక స్వభావాన్ని చేరుకుంటారు అట్టి వారిని సరిగ్గా సూచిస్తున్నది.

**ప్రకటన 20:6 – "ఈ మొదటి పునరుత్థానములో పాలుగలవారు ధన్యులును పరిశుద్ధులునైయందురు ఇట్టివారిమీద రెండవ మరణమునకు అధికారములేదు..."**

అవును మరణానికి వారిపై అధికారం లేదు!

ఇది మరణానికి అధికారం లేని అమరత్వపు స్వభావం మరియు ఇది అంతట సంభవించినది. **(రోమా 2:7/ 1 కొరింథీ 15:53,54)**

దీనిని మొదట యేసుప్రభువు వారు చేరుకున్నారు/సాధించారు. **(ప్రకటన 1:18/యోహాను 5:26)** మరియు తన శరీర అంగములుగా వున్న సంఘము కూడా ఇదే విధమైన జీవపు స్వభావమును పొందుకుంటుంది.

కావున ఇది **"గొప్ప రక్షణయై యున్నది"(హెబ్రీ 2:3)** ఈ సువార్త యుగం అంతటిలో ఎవరైతే మరణాంతం వరకు యేసుప్రభుని అడుగుజాడల్లో అనుసరించుకుంటూ వస్తారో వారికి వాగ్దానం చేసినదిగా వుంది.

**ప్రస్తుతం మిగిలిన మానవాలిని గూర్చిన సంగతేమిటి?**

**యేసుప్రభు వారు సమస్త ప్రపంచానికి కూడా రక్షకుడు కాడా?**

దీనికి జవాబుని ఇందులో చదువుదాం-

**1 యోహాను 2:2 / 1 తిమోతి 2:5,6**

**"ఆయనే మన పాపములకు శాంతికరమై యున్నాడు మన పాపములకు మాత్రమేకాదు సర్వలోకమునకును శాంతికరమై యున్నాడు."**

**"దేవుడొక్కడే, దేవునికిని నరులకును మధ్యవర్తియు ఒక్కడే ఆయన క్రీస్తుయేసను నరుడు. ఈయన అందరికొరకు విమోచన క్రయధనముగా తన్ను తానే సమర్పించుకొనెను. దీనిగూర్చిన సాక్ష్యము యుక్తకాలములయందు ఇయ్యబడును."**

**ఇచ్చట లోకమునకు రక్షణ వున్నదా?**

అవును! ఉంది. దీనిని మనం ఈ వాక్యాలలో చదువుదాం-

**యొహాను 10:16 & యోహాను 11:26**

**"ఈ దొడ్డివికాని వేరే గొర్రెలును నాకు కలవు వాటినికూడ నేను తోడుకొని రావలెను, అవి నా శబ్దమువినును, అప్పుడు మంద యొక్కటియు గొర్రెల కాపరి యొక్కడును అగును."**

**"బ్రదికి నాయందు విశ్వాసముంచు ప్రతివాడు ఎన్నటికిని చనిపోడు"**

అవును! ఇది యేసుప్రభులో వారి విశ్వాసం ద్వారా ప్రపంచ రక్షణకు ఆధారమైన వాక్యాలైయున్నవి. వారు "జీవించునప్పుడు" లేక పునఃరుద్ధానము నందు వారు బ్రతికింపబడినప్పుడని ఇందులో మనం చదువుతాం-

**1 కొరింథి 15:22 - "...క్రీస్తునందు అందరును బ్రదికింపబడుదురు."**


**ఈ లోకం కొరకైన ఈ రక్షణను కూడా గొప్ప పిరమిడ్ నందు తెలుపుచున్నది!**

గుర్తుంచుకోండి, అదేమనగా నున్నని సంకుచితమైన మార్గం రెండు మార్గభాగాల ప్రవేశాల వద్దకు నడిపిస్తుంది.

**-మొదటిది, ఆహ్లాదమైన మార్గం, రెండవది -సమాంతర మార్గభాగం !**

ప్రస్తుతం మనం సమాంతర మార్గ భాగంలోనికి ప్రవేశిద్దాం-

## సమాంతర మార్గ భాగం




ఈ మార్గం ఆహ్లాదమైన మార్గ భాగం యొక్క ప్రవేశ ద్వారం నుంచి ప్రారంభించబడుతుంది. ఇది "నున్నని సంకుచిత" మార్గం ద్వారానే పైకి వచ్చి రాణిగారి గది వైపుగా నడిపిస్తుంది.

ఈ మార్గ భాగం దీని ఎత్తులో గమనిస్తే చాలా విచిత్రమైనదిగా ఉంది. ఎలాగో చూద్దాం.

ఒకరు ఈ సమాంతర మార్గ భాగము యొక్క పొడవును ఏడు భాగాలుగా వివరించినట్లు అయితే మొదటి ఆరు భాగాల మార్గ భాగం 46.5 అంగుళాల ఎత్తును కలిగి ఉండడం గమనించవచ్చు. మరియు ఇందులో వంగి అనగా శరీరం వంచి మోకాళ్లు రొమ్మునకు ఆనుకొన్నట్లు వంగిన స్థితిలోనే నడవవలసి ఉంటుంది. కానీ చివరి ఏడవ భాగమునందు 20 అంగుళాలు పెరిగి

మొత్తం 66.5 అంగుళాలుగా ఉంది. ఈ చివరి భాగమందు నిటారుగా నిలబడడానికి మరియు సౌకర్యవంతంగా నడవడానికి కుదురుతుంది.

**ఇది దేనిని సూచిస్తున్నది? దీనికి అర్థమేమిటి?**

ఇది మానవుని కొరకైన దేవుని దైవిక ప్రణాళికను సూచిస్తున్నది అనగా ఆదాము పతనం నుంచి 1000 సంవత్సరాల మెస్సీయా గారి యుగ సమాప్తి వరకు గల దేవుని ప్రణాళికను సూచిస్తున్నది.

పరిశుద్ధ గ్రంథం ఈ ప్రణాళిక 7000 సంవత్సరాల కాలవ్యవధిని కలిగినదిగా బోధిస్తున్నది. క్రింది వాక్యం లో-

**యోబు 5:19**

**“ఆరు బాధలలోనుండి ఆయన నిన్ను విడిపించును ఏడు బాధలు కలిగినను నీకు ఏ కీడును తగులదు.”**

ఇది చాలా లోతైన సూచనలు కలిగిన లేఖన భాగము, దీనిని మనం రానున్న పాఠాలలో వివరంగా ధ్యానించుకుందాం. కానీ పరిశుద్ధ గ్రంథంలో ఇది ఆధారమైన బోధనగా, మానవుని కొరకైన దేవుని దైవిక రక్షణ ప్రణాళికగా, 7000 సంవత్సరాలుగా ఉంది. దీనికి మరింత సహాయకరంగా దానియేలు 4:32లో రాజునగు నెబుకద్నెజరు “జంతువు వలె” ప్రవర్తించి, “యేడు కాలముల” కాల వ్యవధి వరకు అనగా తన మానసిక శక్తిని మరియు మహిమను తిరిగి పొందుకొనేంతవరకు ఇచ్చట రాజైన నెబుకద్నెజరు ఆదామునకు(మరియు సమస్త మానవాళికి) చాయగా వున్నాడు.

ఎవరైతే భూలోకమునకు మొదటి రాజుగా వుండి, తన మహిమను కోల్పోయి, దేవుని కృపచే వాగ్దానం చేయబడిన ఘనతను కోల్పోయినాడు మరియు దేవున్ని నిర్ణిత కాలంలో అతను మరియు అతని ద్వారా మానవాళి అంతయు మరలా తమ మహిమను మరింత ఎక్కువగా తిరిగిపొందుకుంటుంది.

మొదటి 6000 సం//లు కాడి క్రింద, పాపపు భానిసత్వంలో మరియు మరణంలో ఆరు భాధల క్రింద వున్నింది.

కాని దేవుని ప్రణాళిక యందు మానవుడు తిరిగి దేవుని స్వరూపమందు, తన పోలిక చొప్పున(ఆది 1:26), మరలా నింపబడబోవుచున్నాడు, దీనికి 1000 సం// కాల వ్యవధిగా వుంది.

**“...ఏడు బాధలు కలిగినను నీకు ఏ కీడును తగులదు”**

అవును! అది ఎలా దేవుడు అస్సలైన ఆదామును సృష్టించెనో అట్టి స్థితి. మానవాళి భవిష్యత్తుకై దేవుడు ఇచ్చిన వాగ్దానం చూడండి, క్రింది వాక్యలలో చదువు విధంగా–

**యెషయా 13:12 – "బంగారుకంటె మనుష్యులను ఓఫీరు దేశపు సువర్ణముకంటె నరులును అరుదుగా ఉండ జేసెదను."**

**యోబు 23:10 – "నేను నడచుమార్గము ఆయనకు తెలియునుఆయన నన్ను శోధించిన తరువాత నేను సువర్ణమువలె కనబడుదును."**

అవును! ఇచ్చట బంగారం సూచిస్తున్నది "శీలం/గుణలక్షణం". ఇది మానవాళిలో ఈ అనుభవాల ద్వారా అభివృద్ధి పరచబడును.

ఈ సమాంతర మార్గభాగం నందు చివరి 1/7వ భాగం సూచిస్తుంది. 1000 సం//ల "క్రీస్తు రాజ్యంను"(ఎఫెసీ 5:5) ఎప్పుడైతే సమస్త మానవులం దేవుని ఆజ్ఞలకు విదేయత కల్గిన వారై, దాన్ని సంతోష అనుభవాల ద్వారా నేర్చుకుంటారో.. ఇందులో చదువు విధంగా...

**యెషయా 2:3**

**"ఆ కాలమున సీయోనులోనుండి ధర్మశాస్త్రము యెరూషలేములోనుండి యెహోవా వాక్కు బయలు వెళ్లను. జనములు గుంపులు గుంపులుగా వచ్చి యాకోబు దేవుని మందిరమునకు యెహోవా పర్వతమునకు మనము వెళ్లుదము రండి ఆయన తన మార్గముల విషయమై మనకు బోధించును మనము ఆయన త్రోవలలో నడుతము అని చెప్పుకొందురు."**

**జెకర్యా 8:22**

**"అనేక జనములును బలముగల జనులును యెరూషలేములో సైన్యములకు అధిపతియగు యెహోవాను వెదకుటకును, యెహోవాను శాంతిపరచుటకును వత్తురు."**

ఇదియే, ఈ కాల వ్యవధిలోనే అందరు తెలుసుకోవడానికి, గ్రహించడానికి మరియు తమ సృష్టికర్తను ప్రేమించుటకు అవకాశం కల్గియుంటారు అని ఈ వాక్యంలో చదువుతాం–

**కీర్తనలు 22:27,28**


**"భూదిగంతముల నివాసులందరు జ్ఞాపకము చేసికొని యెహోవాతట్టు తిరిగెదరు**

అన్యజనుల వంశస్థులందరు నీ సన్నిధిని నమస్కారము చేసెదరు. రాజ్యము యెహోవాదే అన్యజనులలో ఏలువాడు ఆయనే."

అవును! చివరిగా మనం ప్రవేశిస్తాం-

## రాణి గది

ఈ గది అంతయు తెల్లని సున్నపురాయితో నిర్మించబడినది.




మరియు ఈ సమాంతర మార్గభాగం ముగింపునందు ఇది వుంది. ఇది గొప్ప పిరమిడ్ నందు మూడవ గదిగా వుంది. రాజుగారి గది "పరలోకపు రక్షణను" సూచిస్తున్నపుడు, "గోతి/గొయ్యి" అనునది ఆదాము యొక్క మరణ శిక్షను సూచిస్తుంది లేదా జన్మించిన "వారందరు" వెళ్ళు నరకముగా మనం చూసాం. (1 కొరింథి. 15:22)

ఈ రాణి గది, దేవుని రాజ్యంలో యేసుక్రీస్తు ద్వారా సమస్త మానవాళికి దేవుడు ఉంచిన భూలోక రక్షణను సూచిస్తున్నది. (రోమా 6:23)

ఈ "తెల్లని సున్నపురాయి" పరిశుద్ధతను మరియు పరిపూర్ణతను సూచిస్తున్నది. అనగా సమస్త మానవ మనుగడ  కూడా క్రీస్తు యొక్క  మెస్సీయా గారి రాజ్యం అంతమును చేరుకుంటుంది. క్రింది వాక్యంలో చదువుకున్న విధంగా...

## 1 కొరింథి 15:24

**“అటుతరువాత ఆయన సమస్తమైన ఆధిపత్యమును సమస్తమైన అధికారమును బలమును కొట్టివేసి తన తండ్రియైన దేవునికి రాజ్యము అప్పగించును అప్పుడు అంతము వచ్చును.”**

## మరియు ఈ రక్షణ దేనిని కలిగియుంటుంది?

ఈ రక్షణ “భూలోకము యొక్క రాజ్యమును” ఇమిడియుంటుంది. ఏదైతే విధేయత కలిగి సమస్త మానవులందరికి ఇవ్వబడుతుందో అని ఇందులో చదువుతాం–

## మత్తయి 25:34

**“అప్పుడు రాజు తన కుడివైపున ఉన్నవారిని చూచి – నా తండ్రిచేత ఆశీర్వదింపబడినవారలారా, రండి లోకము పుట్టినది మొదలుకొని మీకొరకు సిద్ధపరచబడిన రాజ్యమును స్వతంత్రించుకొనుడి.”**

ఇది ఆదాము తన సృష్టించబడినప్పుడు(కీర్తన 8:5) పాపాత్ముడై కోల్పోయిన “ఘణతను మరియు మహిమా కిరీటమై” యున్నది.

ఇది ఎక్కడైతే, ఇంకా మరణమును, శ్రమలను మరియు కన్నీళ్లు వుండనటువంటి స్థితిని కూడా కలిగియున్నదని ఈ వాక్యంలో

## ప్రకటన 21:4

**“ఆయన వారి కన్నుల ప్రతి బాష్పబిందువును తుడిచివేయును, మరణము ఇక ఉండదు, దుఃఖమైనను ఏడ్పైనను వేదనైనను ఇక ఉండదు మొదటి సంగతులు గతించిపోయెనని సింహాసనములోనుండి వచ్చిన గొప్ప స్వరము చెప్పుట వింటిని.”**

అవును! ఇదియే రక్షణ, సమస్త ప్రజలు కూడా సంతోషింపబడునని ప్రవచనంగా వున్నదానిని చదువుతాం–

## యెషయా 25:9

**“ఆ దినమున జనులీలాగు నందురు ఇదిగో మనలను రక్షించునని మనము కనిపెట్టుకొని యున్న మన దేవుడు మనము కనిపెట్టుకొనిన యెహోవా ఈయనే ఆయన రక్షణనుబట్టి సంతోషించి ఉత్సహింతము.”**

**ఇదియే దేవుని యొక్క గొప్ప దైవీక ప్రణాళిక బైబిలు నందు రాయితో స్తంభముగా, బలిపీఠముగా, సూచనగా సాక్ష్యార్థముగా సైన్యములకధిపతియగు గొప్ప దేవునికి వున్నదని వ్రాయబడి పొందుపరచబడియున్నది.**

మీరు ఈ గీజా యొక్క గొప్ప పిరమిడ్, లేఖనాలలోని యెషయా 19:19,20వ వాక్యంను నెరవేర్పునైయున్నదని మీరు అంగీకరిస్తున్నారని మేము నమ్ముతున్నాం.


దీనితోపాటుగా దేవుని ప్రణాళికలో వివిధ యుగాలు ఎలా వున్నదన్నదానిని తెలుపు చిత్రపటమును, మరియు మూడు ప్రపంచములు కూడా మూడు మార్గాలుగా విశాలమైన మార్గం, ఇరుకైన మార్గం మరియు బహిరంగ మార్గంగా చాలా స్పష్టంగా గుర్తించబడి తెల్పడం మనం పటము(**chart**) నందు కనుగొననున్నాం.

ఈ పాఠము యొక్క ముగింపునందు ఏడు పురాతన వింతలలో ఒకటైన గొప్ప గీజా పిరమిడ్ గడిచిన 4000 సం//లుగా అన్నింటి కంటే ఎక్కువ కాలం నిలిచినదై ఈ అధునిక ఏడు వింతలలో కూడా ఒకటై శాశ్వతమైన వింతగా వుంది, గొప్ప వాస్తు శిల్పిగా సృష్టికర్తగా మరియు మానవాళికి రక్షకుడిగా అద్భుతమైన మహిమను కనుపరస్తూ "మహిమను గ్రహింపశక్యము కాని దేవుని మహిమను" బయలుపరస్తున్నది. ఈ వాక్యంలో చదువు విధంగా...

## కీర్తనలు 145:3


**"యెహోవా మహాత్మ్యముగలవాడు ఆయన అధికస్తోత్రము నొందదగినవాడు ఆయన మహాత్మ్యము గ్రహింప శక్యము కానిది"**

వాస్తవంగా, మన మందరం కూడా చెప్పగలం.



.....ఆమెన్.....

For Private Circulation Only




NOT FOR SALE

For more Subjects contact: MESSENGERS OF CHRIST  E-mail: thekingdom1_6@yahoo.com